క్లుప్తంగా

సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక జాతర

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్



బోరును ప్రారంభిస్తున్న నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: సంస్కృతీ, సంప్రదాయానికి ప్రతీకలుగా జాతర్లు నిలుస్తున్నాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం పెద్దకంజర్లలో శ్రీరేణుక ఎల్లమ్మ జాతర్లో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని నిర్వాహకులు ఆయన దృష్టికి తీసుకరావడంతో రూ.1,75,000లతో బోరు వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ...మంత్రి కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్‌ల్లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మణ్, సతీష్, శ్రీనివాస్, నిరంజన్, రమేశ్, గణేశ్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు శిక్షణ



మత్స్యకారులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

పుల్‌కల్(అందోల్): నూతన సభ్యత్వ నమోదుకు మత్స్యకారులకు శిక్షణనిస్తున్నట్లు మత్స్యశాఖ అధికారి సతీష్, రంగనాయక్ తెలిపారు. సింగూరులోని చెరువులో మత్స్యకారులకు శిక్షణనిస్తు మెలుకువలు నేర్పుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపలు పట్టే సమయంలో మెలుకువలు పాటిస్తే ప్రమాదాలు జరుగకుండ నివారించొచ్చని వారు తెలిపారు. నూతన సభ్యులు తప్పనిసరిగా మత్స్యశాఖ సూచించిన నిబంధనలు పాటించాలని సింగూరు మత్ససహకార సంఘం అధ్యక్షుడు నందికంటి శ్రీనివాస్ తెలిపారు.

ఖేడ్‌లో స్వచ్ఛత మార్షల్ ర్యాలీ



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు, అధికారులు

నారాయణఖేడ్: ఖేడ్‌లో స్వచ్ఛసర్వేక్షణ్ 2023లో భాగంగా బుధవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలు, వివిధ పాఠశాలల విద్యార్థులు స్వచ్ఛత మార్షల్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి రాజీవ్‌చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. మున్సిపల్ శానిటరీ అధికారి శ్రీనివాస్ స్వచ్ఛత అవశ్యకతను వివరిస్తూ విద్యార్థులు తమ కుటుంబీకులకూ అవగాహన కల్పించాలని కోరారు.

పరీక్షప్యాడ్ల పంపిణీ

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): నందికంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు అనంతరావు జ్ఞాపకార్థం ఉప సర్పంచ్ సునీల్, మండల విద్యాధికారి దండు అంజయ్య బుధవారం పరీక్షప్యాడ్లను పంపిణీ చేశారు. అంతకుముందు పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): భయపడకుండా పదోతరగతి పరీక్షలు రాయాలని అంతారం సర్పంచ్ శంకర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని అంతారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పరీక్ష ప్యాడ్, హాల్ టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ సయ్యద్ సాబేర్ అలీ, ఉపాధ్యాయులు చండిశ్వర్, చంద్రయ్య, గీతామాలిని, గంగామణీ, దుర్గాప్రసాద్, స్వప్న పాల్గొన్నారు.

పంటల పరిశీలన



జొన్న పంటను పరిశీలిస్తున్న ఏఓ అభినాష్ వర్మ

రాయికోడ్(అందోల్): నష్టపోయిన పంటలను మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 281ఎకరాల్లోని పంటలు 33 శాతం కంటే ఎక్కువ నష్టం వాటిల్లిందన్నారు. 1,000 ఎకరాల్లో 33 శాతం కంటే తక్కువ నష్టం వాటిల్లిందన్నారు. జొన్న, శనగ, టమాటా పంటలకు నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు.

శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు

- విద్యుత్ దీపాలతో అలంకరణ
- నేడు శ్రీరాముని కల్యాణం

జహీరాబాద్: జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలో కోదండ రామాలయం ముస్తాబయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు సీతారాముల కల్యాణం, అనంతరం అన్నదానం, 31న శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఖేడ్‌లో శ్రీరామనవమికి ఏర్పాట్లు

నారాయణఖేడ్: ఖేడ్‌లోని శ్రీరామ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణకు ఓ షాపింగ్‌మాల్ యజమాని రూ.11వేలు విరాళం అందజేశారు. శ్రీసీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సామూహిక అభిషేకాలు, హంసవాహన సేవ, అవధూత్‌గిరి మహారాజ్‌చే కీర్తన నిర్వహించారు.

పుల్‌కల్(అందోల్): ముదిమాణిక్యం గ్రామంలో నాలుగు శతాబ్దాల క్రితం వెలసిన ఈ ఆలయంలో శ్రీరాముని మూల విరాట్టు మాత్రమే ఉంది. సహజంగా శ్రీరాముని ఆలయాల్లో సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయుని విగ్రహాలుంటాయి. ముదిమాణిక్యంలో వెలసిన శ్రీరాముని ఆలయం, అంగడిపేట పాండురంగ ఆశ్రమ నిర్వహణలో ఉంటుంది. ఆరువందల ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ పాండురంగ ఆశ్రమానికి పరిసర గ్రామాల్లోని దాతలు భూదానం చేసేవారు. ఆ భూములను చూసుకోవడానికి ఆశ్రమ నిర్వాహకులు బిక్షాటన చేస్తూ సంరక్షించుకునేవారు. భూముల పర్యవేక్షణకు ఆశ్రమ నిర్వాహకులు అనుబంధంగా ఆలయాలను నిర్మించారు. పర్యటనల సందర్భంగా ఆలయాల్లోనే వారు బసచేసేవారు. ఈవిధంగా పాండు రంగా ఆశ్రమ పరిధిలో పలు ఆలయాలు నిర్మించారు. ఇందులో భాగంగానే ముదిమాణిక్యంలోని శ్రీరాముని ఆలయం ఇలా నిర్మించిందే. ఈ ఆలయ నిర్వహణకు దూప, దీప నైవేద్యానికి భూములను కూడా సమకూర్చారు. అందోల్ నియోజక వర్గ పరిధిలో ముదిమాణిక్యం గ్రామంలోనే శతాబ్దాల క్రితమే ఈ ఆలయం నిర్మించారు. ఇందులో భాగంగానే నేడు శ్రీరామ నవమి జరుపుకుంటారు. ఈ ఆలయానికి పునాదులు వేసినప్పుడు పాండురంగ ఆశ్రమ పీఠాధిపతి రాంబావు మహదేవ్ పేరిట ఉప ఆలయాన్ని నిర్మించారు. శ్రీ రామ నవమిన శ్రీరాముని కల్యాణం, అనంతరం గ్రామంలో విగ్రహాలను ఊరేగిస్తారు. మరుసటి రోజు శ్రీరామునికి పట్టాభిషేకం నిర్వహిస్తారు. అదేగ్రామానికి చెందిన పబ్బవీరేశం ఏటా భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు.

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. హత్నూర ఆంజనేయ స్వామి ఆలయం, నస్తీపూర్ రామాలయం, దౌల్తాబాద్, సిరిపురం, నవాబుపేట, చింతల్చెరువు, బోరపట్ల, నాగుల దేవులపల్లి, గోవిందరాజు పల్లి, కాసాల చందాపూర్‌లో సీతారాముల కల్యాణానికి ఆలయాలను ముస్తాబు చేశారు.



జహీరాబాద్: ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ కోదండ రామాలయం



హత్నూర(సంగారెడ్డి): ముస్తాబైన నస్తీపూర్ రామాలయం



పుల్‌కల్(అందోల్): ఆలయ స్వాగత తోరణం



నారాయణఖేడ్: దాతను సన్మానిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

గ్రామీణ రహదారులకు మహర్దశ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: గ్రామీణ రహదారుల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల చౌరస్తా నుంచి జిన్నారం మండలం కొడకంచి వరకు 6.6 కిలో మీటర్ల మేర నిర్మించ తలపెట్టిన బీటి రోడ్డు పనులకు బుధవారం పెద్ద కంజర్ల చౌరస్తాలో మరియు సోలక్ పల్లి చౌరస్తాలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... మెరుగైన రహదారి సౌకర్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నూతన రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఒక కోటి15లక్షలు మంజూరు చేయగా, జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి రూ.7కోట్లు కేటాయించారన్నారు. త్వరితగతిన రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్ గౌడ్, పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



డీలక్స్ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ఎమ్మెల్యే ఎం భూపాల్‌రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే సూపర్ డీలక్స్ బస్సు సర్వీసును బుధవారం ఖేడ్ రాజీవ్‌చౌక్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖేడ్ నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు విద్య, వ్యాపార, వాణిజ్య తదితర అవసరాల నిమిత్తం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ మెరుగైన సేవలు అందించే క్రమంలో ఐదు స్టాపుల్లో మాత్రమే నిలిచేవిధంగా బస్సు సర్వీసును ప్రారంభించడం సంతోషకరమన్నారు. దీంతో ప్రయాణ సమయం తగ్గడమేకాకుండా, సౌఖ్యంగా ఈ బస్సులో ప్రయాణించొచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. డీఎం మల్లేశయ్య, అసిస్టెంట్ మేనేజరు ప్రవీణ్‌కుమార్, మెకానికల్ ఇంజినీర్ ధనుంజయ్, ఎస్సై వెంకట్‌రెడ్డి, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, రమేశ్ చౌహాన్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఖేడ్ పట్టణానికి చెందిన ఉప్పరి సాయిలు కుమారుడు విద్యుదాఘాతంతో మృతి చెందగా పరిహారం కింద రూ.5లక్షలు, గంగారాం తండాకు చెందిన గణపతికి రూ.19వేలు, వడిత్యా రాజుకు రూ.33,900ల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, కురుమ సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

త్వరలో గృహలక్ష్మి పథకం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



గుమ్మడిదలలో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): మహిళలకు ఉపయోగపడే విధంగా త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయనున్నదని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గుమ్మడిదలలో మండల బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎనిమిదేళ్లలో ఎప్పుడూ లేనంతగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ప్రతిపక్షాలకు ఓటు అడిగే నైతిక హక్కులేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు హుస్సేన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

సోలక్‌పల్లి నుంచి రాళ్లకత్వ, శివానగర్‌ల మీదుగా కంజర్ల వరకూ డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రీబీటీ కోసం రూ.1.50కోట్ల నిధులు మంజూరు కాగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్పందించి తన సొంత, సీఎస్ఆర్ నిధులు కేటాయించి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు రూ.10కోట్లతో చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎంజీ రాములు



ఎంజీ రాములును సన్మానించి స్వీట్ తినిపిస్తున్న మంత్రి హరీశ్‌రావు

జహీరాబాద్ టౌన్: ఎంఆర్‌ఎఫ్ కార్మిక సంఘం ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఎంజీ రాములు బుధవారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును సిద్దిపేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన గెలుపునకు కృషి చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు ఎంజీ రాములు ఆయన బృందాన్ని అభినందించి స్వీట్స్ తినిపించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రి సూచించారు. అనంతరం ఎంజీ రాములును మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నామరవికిరణ్ గుప్త, తంజీం, ప్రకాశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ముళ్ల పొదలతో ఇబ్బందులు

కంది(సంగారెడ్డి): గ్రామాలకు వెళ్లే రహదారులకిరువైపులా పెరిగిన ముళ్ల పొదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కంది మండలంలోని చాలా గ్రామాలకు రోడ్ల పక్కన పెరుగుతున్న ముళ్ల కొమ్మలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుంది. అసలే చిన్న రోడ్లు. ఎదురుగా వచ్చే వాహనాలను దాటే క్రమంలో జాగ్రత్తగా ఉండాలి. రోడ్డుకు ఇరుపక్కల పెరిగిన ముళ్ల కొమ్మలు గుచ్చుకొని వాహనదారులకు గాయాలైన సందర్భాలు లేకపోలేదు. చాలాకాలంగా ముళ్ల పొదలను తొలగించక పోవడంతో వాటి కొమ్మలు రోడ్లపైకి సుమారు మూడునాలుగు అడుగుల మేర పెరిగిపోయాయి. గతంలో పీఆర్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు వీటిని తొలగింపజేసేవారు. కొన్నేళ్లుగా వీటిని ఎవరూ పట్టించుకోకపోవడంతో అవి అమాంతం పెరిగిపోయాయి. దీంతో రోడ్లపై రాకపోకలు సాగించడానికి ముళ్లపొదలతో నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఈ సమస్య కాశీపూర్ నుంచి కలివేముల, చెర్లగూడెం, తోపుగొండ వెళ్లే రోడ్డు, చేర్యాల నుంచి ఇంద్రకరణ్ రహదారిపై నెలకొంది. అలాగే మక్త అల్లూర్ నుంచి జుల్కల్, ఎద్దుమైలారం వరకూ వెళ్లే రోడ్డుపై కూడా తీవ్రంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారుల పక్కన పెరిగిన ముళ్ల పొదలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపైకి వస్తున్న ముళ్లకొమ్మలు

అనారోగ్యంతో మాలవళన్ గురుస్వామి మృతి



మాలవళన్ గురుస్వామి (ఫైల్)

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకుడు మాలవళన్ గురుస్వామి (91) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. తమిళనాడుకు చెందిన మాలవళన్ గురుస్వామి భెల్ పరిశ్రమలో ఎలక్ట్రిక్ కాంట్రాక్టర్. 1973లో టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాగణంలో అయ్యప్ప స్వామి మండపం ఏర్పాటు చేసుకొని అయ్యప్ప మాలాలు వేసేవారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అయ్యప్ప ఆలయాన్ని నిర్మించారు. ప్రతి ఏటా ఆయనతో పాటు వేలాది భక్తులు మాలలు ధరించేవారు. ఆయన సూమారు 70సార్లు మాలధరించారు. మాలవళన్ గురుస్వామి మృతి చెందడంతో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, రాష్ట్ర మాజీ శాసన మండలి చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు మాలవళన్ పార్థివ దేహానికి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

మునిపల్లి(అందోల్): గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ అన్నారు. బుధవారం ఖమ్మంపల్లిలో గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ నిధుల ద్వారా మంజూరైన రూ.15లక్షలతో వేసిన సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయన్నారు. కేసీఆర్ కాలనిలో హైమాక్స్ లైట్లను, పాత వాటర్ ట్యాంక్ నుంచి కాసువాగు దర్గా వరకూ మెటల్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపీటీసీ శివలీల, సర్పంచ్ జాస్మీన్, ఉపసర్పంచ్ శాంతమ్మ పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు

న్యాల్‌కల్(జహీరాబాద్): జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సచ్చిదానందరెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ బస్వరాజ్, పంచాయతీ వార్డు సభ్యులు బస్వరాజ్, శ్రీశైలం, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, భాస్కర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

చిక్‌మద్దూర్ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

హత్నూర (సంగారెడ్డి): హత్నూర మండలం చిక్‌మద్దూర్ గ్రామానికి జిల్లాస్థాయిలో ఫ్రెండ్లీ చిల్డ్రన్, ప్రాపర్టీ ఫ్రీ దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్వికాస జాతీయ పంచాయతీ పురస్కారం వచ్చిన సందర్భంగా బుధవారం గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. సర్పంచ్ వీరన్న గారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ప్రవీణ, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ అనంతరెడ్డి, వార్డు మెంబర్లు యశోదా నగేశ్, జ్యోతి దాసు, కృష్ణవేణి, హుస్సేన్ సాబ్, యశోద, కో ఆప్షన్ మెంబర్ శ్రీనివాస్‌లను సన్మానించారు.

కేజీబీవీని సందర్శించిన అధికారులు

కంది(సంగారెడ్డి): కాశీపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పౌర సరాఫరాల శాఖ డీప్యూటీ జనరల్ మేనేజర్ అలివేలు మంగమ్మ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్, సుగుణ బాయి, తహసీల్దార్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

షీ టీమ్ ఎస్ఐ నాగేశ్వర్‌రావు



అవగాహన కల్పిస్తున్న అధికారులు

పటాన్‌చెరు టౌన్: విద్యార్థులు తప్పనిసరిగా సైబర్ నేరాలతో పాటు షీ టీమ్ సేవలపై అవగాహన కలిగి ఉండాలని పటాన్‌చెరు నియోజకవర్గ షీ టీమ్ ఎస్సై నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సెల్‌ఫోన్లో సైబర్ క్రైం, షీ టీమ్ సేవలను వివరించారు. వారికి వీడియోలు చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...వాట్సాప్ ద్వార వచ్చిన లింకులను ఓపెన్ చేయకూడని, ఓటీపీ ఎవరు అడిగినా చెప్పకూడదన్నారు. ఆకతాయిలు వెంటపడి వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా డయల్ 100కు లేదా 7901148896కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ కానిస్టేబుల్ వీరమణి, బాలిక ఉన్నత పాఠశాల హెచ్ఎం స్పందన చౌదరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): వెలిమెల ప్రభుత్వ పాఠశాలలో ఎస్సై మహేశ్వర్ రెడ్డి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఆపద సమయంలో 100కు డయల్ చేయాలని కోరారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, పోలీసు సిబ్బంది రమేష్, కవిత, హనుమంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



మాట్లాడుతున్న రోజారాణి

కొండాపూర్(సంగారెడ్డి): హరిదాస్‌పూర్‌లో పోషణ పక్వాడా వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ ఏసుమణి ఉపాధి హామీ కూలీలకు చిరు ధాన్యలను తీసుకోవడం వల్ల కలిగే లాభాన్ని వివరించారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండోచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సాయిలు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ సూచించారు. బుధవారం మేదపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రసన్న నిర్వహించి, పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వమ్మ, ఆశా వర్కర్ లక్ష్మి, గ్రామస్తులు నర్సింలు, మజార్, ప్రవీణ్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): చిరుధాన్యాలు కలిగిన పోషకాహారాన్ని తీసుకోవాలని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి సూచించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని అంగన్‌వాడీలో పోషణ పక్షంలో భాగంగా తల్లులకు చిరుధాన్యాలు వాడకం, కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, సూపర్‌వైజర్ మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రతీ ఒక్కరు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి అన్నారు. బొంబాయికాలనీలో అంగన్‌వాడీలో నిర్వహించిన పోషణ పక్షంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

రాయికోడ్(అందోల్): కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్ అన్నారు. మహమ్మదాపూర్‌లో సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్‌తో కలిసి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, వీఆర్‌ఏ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): గొల్లగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ తొంట యాదమ్మకిష్టయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్ కుమార్, ఉప సర్పంచ్ స్వప్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, నాయకులు చింతా సాయినాథ్, సుధాకర్, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

న్యాల్‌కల్(జహీరాబాద్): కల్బెమల్ గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మైపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

◆ అన్నప్రసాద షెడ్ ప్రారంభం

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామిదేవాలయంలో అన్నప్రసాద షెడ్‌ను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు విరూపాక్షతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌లను ఘనంగా సత్కరించారు.

◆ ఇంటింటికీ సీపీఐ

నారాయణఖేడ్: ఏప్రిల్ 14నుంచి ఇంటింటికీ సీపీఐ నిర్వహించనున్నట్లు ఖేడ్ డివిజన్ కార్యదర్శి ఎస్. ఆనంద్ తెలిపారు. ఖేడ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన డివిజన్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. డివిజన్ నాయకులు సీహెచ్ అశోక్, ప్రవీణ్ కుమార్, తెంకటి కుమార్, ఇసాక్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఉపాధి హామీ కూలీలను పెంచాలి

కంది(సంగారెడ్డి): ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్డీఓ అడిషనల్ పీడీ వామన్‌రావు సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్‌రెడ్డి, ఉపాధిహామీ టీఏలు పాల్గొన్నారు.

◆ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఝరాసంగం(జహీరాబాద్): విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు మారుతి సూచించారు. బుధవారం జీర్లపలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదోతరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. సర్పంచ్ రాంరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయలక్ష్మి, బాగయ్య, జగదీశ్వర్, రజిత, సునిత పాల్గొన్నారు.

క్లుప్తంగా

సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక జాతర

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్



బోరును ప్రారంభిస్తున్న నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: సంస్కృతీ, సంప్రదాయానికి ప్రతీకలుగా జాతర్లు నిలుస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం పెద్దకంజర్లలో శ్రీరేణుక ఎల్లమ్మ జాతర్లో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని నిర్వాహకులు ఆయన దృష్టికి తీసుకరావడంతో రూ.1,75,000లతో బోరు వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ...మంత్రి కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మణ్, సతీష్, శ్రీనివాస్, నిరంజన్, రమేశ్, గణేశ్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు శిక్షణ



మత్స్యకారులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

పుల్‌కల్(అందోల్): నూతన సభ్యత్వ నమోదుకు మత్సకారులకు శిక్షణనిస్తున్నట్లు మత్సశాఖ అధికారి సతీష్, రంగనాయక్ తెలిపారు. సింగూరులోని చెరువులో మత్స్యకారులకు శిక్షణనిస్తు మెలుకువలు నేర్పుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపలు పట్టే సమయంలో మెలుకువలు పాటిస్తే ప్రమాదాలు జరుగకుండ నివారించొచ్చని వారు తెలిపారు. నూతన సభ్యులు తప్పనిసరిగా మత్స్యశాఖ సూచించిన నిబంధనలు పాటించాలని సింగూరు మత్ససహకార సంఘం అధ్యక్షుడు నందికంటి శ్రీనివాస్ తెలిపారు.

ఖేడ్‌లో స్వచ్ఛత మార్షల్ ర్యాలీ



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు, అధికారులు


నారాయణఖేడ్: ఖేడ్‌లో స్వచ్ఛసర్వేక్షణ్ 2023లో భాగంగా బుధవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలు, వివిధ పాఠశాలల విద్యార్థులు స్వచ్ఛత మార్షల్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి రాజీవ్‌చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. మున్సిపల్ శానిటరీ అధికారి శ్రీనివాస్ స్వచ్ఛత అవశ్యకతను వివరిస్తూ విద్యార్థులు తమ కుటుంబీకులకూ అవగాహన కల్పించాలని కోరారు.

పరీక్షప్యాడ్ల పంపిణీ

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): నందికంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు అనంతరావు జ్ఞాపకార్థం ఉప సర్పంచ్ సునీల్, మండల విద్యాధికారి దండు అంజయ్య బుధవారం పరీక్షప్యాడ్లను పంపిణీ చేశారు. అంతకుముందు పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): భయపడకుండా పదోతరగతి పరీక్షలు రాయాలని అంతారం సర్పంచ్ శంకర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని అంతారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పరీక్ష ప్యాడ్, హాల్ టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ సయ్యద్ సాబేర్ అలీ, ఉపాధ్యాయులు చండీశ్వర్, చంద్రయ్య, గీతామాలిని, గంగామణీ, దుర్గాప్రసాద్, స్వప్న పాల్గొన్నారు.

పంటల పరిశీలన



జొన్న పంటను పరిశీలిస్తున్న ఏఓ అభినాష్ వర్మ

రాయికోడ్(అందోల్): నష్టపోయిన పంటలను మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 281ఎకరాల్లోని పంటలు 33 శాతం కంటే ఎక్కువ నష్టం వాటిల్లిందన్నారు. 1,000 ఎకరాల్లో 33 శాతం కంటే తక్కువ నష్టం వాటిల్లిందన్నారు. జొన్న, శనగ, టమాటా పంటలకు నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు.

శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు

- విద్యుత్ దీపాలతో అలంకరణ
- నేడు శ్రీరాముని కల్యాణం



జహీరాబాద్: ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ కోదండ రామాలయం

జహీరాబాద్: జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలో కోదండ రామాలయం ముస్తాబయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు సీతారాముల కల్యాణం, అనంతరం అన్నదానం, 31న శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఖేడ్‌లో శ్రీరామనవమికి ఏర్పాట్లు

నారాయణఖేడ్: ఖేడ్‌లోని శ్రీరామ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణకు ఓ షాపింగ్‌మాల్ యజమాని రూ.11వేలు విరాళం అందజేశారు. శ్రీసీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సామూహిక అభిషేకాలు, హంసవాహన సేవ, అవధూత్‌గిరి మహారాజ్‌చే కీర్తన నిర్వహించారు.

పుల్‌కల్(అందోల్): ముదిమాణిక్యం గ్రామంలో నాలుగు శతాబ్దాల క్రితం వెలసిన ఈ ఆలయంలో శ్రీరాముని మూల విరాట్టు మాత్రమే ఉంది. సహజంగా శ్రీరాముని ఆలయాల్లో సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయుని విగ్రహాలుంటాయి. ముదిమాణిక్యంలో వెలసిన శ్రీరాముని ఆలయం, అంగడిపేట పాండురంగ ఆశ్రమ నిర్వహణలో ఉంటుంది. ఆరువందల ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ పాండురంగ ఆశ్రమానికి పరిసర గ్రామాల్లోని దాతలు భూదానం చేసేవారు. ఆ భూములను చూసుకోవడానికి ఆశ్రమ నిర్వాహకులు బిక్షాటన చేస్తూ సంరక్షించుకునేవారు. భూముల పర్యవేక్షణకు ఆశ్రమ నిర్వాహకులు అనుబంధంగా ఆలయాలను నిర్మించారు. పర్యటనల సందర్భంగా ఆలయాల్లోనే వారు బసచేసేవారు. ఈవిధంగా పాండు రంగా ఆశ్రమ పరిధిలో పలు ఆలయాలు నిర్మించారు. ఇందులో భాగంగానే ముదిమాణిక్యంలోని శ్రీరాముని ఆలయం ఇలా నిర్మించిందే. ఈ ఆలయ నిర్వహణకు దూప, దీప నైవేద్యానికి భూములను కూడా సమకూర్చారు. అందోల్ నియోజక వర్గ పరిధిలో ముదిమాణిక్యం గ్రామంలోనే శతాబ్దాల క్రితమే ఈ ఆలయం నిర్మించారు. ఇందులో భాగంగానే నేడు శ్రీరామ నవమి జరుపుకుంటారు. ఈ ఆలయానికి పునాదులు వేసినప్పుడు పాండురంగ ఆశ్రమ పీఠాధిపతి రాంబావు మహదేవ్ పేరిట ఉప ఆలయాన్ని నిర్మించారు. శ్రీ రామ నవమిన శ్రీరాముని కల్యాణం, అనంతరం గ్రామంలో విగ్రహాలను ఊరేగిస్తారు. మరుసటి రోజు శ్రీరామునికి పట్టాభిషేకం నిర్వహిస్తారు. అదేగ్రామానికి చెందిన పబ్బవీరేశం ఏటా భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు.

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. హత్నూర ఆంజనేయ స్వామి ఆలయం, నస్తీపూర్ రామాలయం, దౌల్తాబాద్, సిరిపురం, నవాబుపేట, చింతల్చెరువు, బోరపట్ల, నాగుల దేవులపల్లి, గోవిందరాజు పల్లి, కాసాల చందాపూర్‌లో సీతారాముల కల్యాణానికి ఆలయాలను ముస్తాబు చేశారు.



హత్నూర(సంగారెడ్డి): ముస్తాబైన నస్తీపూర్ రామాలయం



పుల్‌కల్(అందోల్): ఆలయ స్వాగత తోరణం



నారాయణఖేడ్: దాతను సన్మానిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

త్వరలో గృహలక్ష్మి పథకం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



గుమ్మడిదలలో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): మహిళలకు ఉపయోగపడే విధంగా త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయనున్నదని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గుమ్మడిదలలో మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎనిమిదేళ్లలో ఎప్పుడూ లేనంతగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ప్రతిపక్షాలకు ఓటు అడిగే నైతిక హక్కులేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు హుస్సేన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

సోలక్‌పల్లి నుంచి రాళ్లకత్వ, శివానగర్‌ల మీదుగా కంజర్ల వరకూ డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రీబీటీ కోసం రూ.1.50కోట్ల నిధులు మంజూరు కాగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్పందించి తన సొంత, సీఎస్ఆర్ నిధులు కేటాయించి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు రూ.10కోట్లతో చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎంజీ రాములు



ఎంజీ రాములును సన్మానించి స్వీట్ తినిపిస్తున్న మంత్రి హరీశ్‌రావు

జహీరాబాద్ టౌన్: ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఎంజీ రాములు బుధవారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును సిద్దిపేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన గెలుపునకు కృషి చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ఎంజీ రాములు ఆయన బృందాన్ని అభినందించి స్వీట్స్ తినిపించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రి సూచించారు. అనంతరం ఎంజీ రాములును మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నామరవికిరణ్ గుప్త, తంజీం, ప్రకాశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముళ్ల పొదలతో ఇబ్బందులు



రోడ్డుపైకి వస్తున్న ముళ్లకొమ్మలు

కంది(సంగారెడ్డి): గ్రామాలకు వెళ్లే రహదారులకిరువైపులా పెరిగిన ముళ్ల పొదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కంది మండలంలోని చాలా గ్రామాలకు రోడ్ల పక్కన పెరుగుతున్న ముళ్ల కొమ్మలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుంది. అసలే చిన్న రోడ్లు. ఎదురుగా వచ్చే వాహనాలను దాటే క్రమంలో జాగ్రత్తగా ఉండాలి. రోడ్డుకు ఇరుపక్కల పెరిగిన ముళ్ల కొమ్మలు గుచ్చుకొని వాహనదారులకు గాయాలైన సందర్భాలు లేకపోలేదు. చాలాకాలంగా ముళ్ల పొదలను తొలగించక పోవడంతో వాటి కొమ్మలు రోడ్లపైకి సుమారు మూడునాలుగు అడుగుల మేర పెరిగిపోయాయి. గతంలో పీఆర్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు వీటిని తొలగింపజేసేవారు. కొన్నేళ్లుగా వీటిని ఎవరూ పట్టించుకోకపోవడంతో అవి అమాంతం పెరిగిపోయాయి. దీంతో రోడ్లపై రాకపోకలు సాగించడానికి ముళ్లపొదలతో నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఈ సమస్య కాశీపూర్ నుంచి కలివేముల, చెర్లగూడెం, తోపుగొండ వెళ్లే రోడ్డు, చేర్యాల నుంచి ఇంద్రకరణ్ రహదారిపై నెలకొంది. అలాగే మక్త అల్లూర్ నుంచి జుల్కల్, ఎద్దుమైలారం వరకూ వెళ్లే రోడ్డుపై కూడా తీవ్రంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారుల పక్కన పెరిగిన ముళ్ల పొదలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా వీడ్కోలు

న్యాల్‌కల్(జహీరాబాద్): జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సచ్చిదానందరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ బస్వరాజ్, పంచాయతీ వార్డు సభ్యులు బస్వరాజ్, శ్రీశైలం, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, భాస్కర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

చిక్‌మద్దూర్ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం


హత్నూర (సంగారెడ్డి): హత్నూర మండలం చిక్‌మద్దూర్ గ్రామానికి జిల్లాస్థాయిలో ఫ్రెండ్లీ చిల్డ్రన్, ప్రాపర్టీ ఫ్రీ దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్వికాస జాతీయ పంచాయతీ పురస్కారం వచ్చిన సందర్భంగా బుధవారం గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. సర్పంచ్ వీరన్న గారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ప్రవీణ, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ అనంతరెడ్డి, వార్డు మెంబర్లు యశోదా నగేశ్, జ్యోతి దాసు, కృష్ణవేణి, హుస్సేన్ సాబ్, యశోద, కో ఆప్షన్ మెంబర్ శ్రీనివాస్‌లను సన్మానించారు.

కేజీబీవీని సందర్శించిన అధికారులు

కంది(సంగారెడ్డి): కాశీపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పౌర సరాఫరాల శాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్ అలివేలు మంగమ్మ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్, సుగుణ బాయి, తహసీల్దార్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాలవళన్ గురుస్వామి మృతి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకుడు మాలవళన్ గురుస్వామి (91) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. తమిళనాడుకు చెందిన మాలవళన్ గురుస్వామి భెల్ పరిశ్రమలో ఎలక్ట్రిక్ కాంట్రాక్టర్. 1973లో టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాగణంలో అయ్యప్ప స్వామి మండపం ఏర్పాటు చేసుకొని అయ్యప్ప మాలాలు వేసేవారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అయ్యప్ప ఆలయాన్ని నిర్మించారు. ప్రతి ఏటా ఆయనతో పాటు వేలాది భక్తులు మాలలు ధరించేవారు. ఆయన సూమారు 70సార్లు మాలధరించారు. మాలవళన్ గురుస్వామి మృతి చెందడంతో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, రాష్ట్ర మాజీ శాసన మండలి చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు మాలవళన్ పార్థివ దేహానికి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



మాలవళన్ గురుస్వామి (ఫైల్)

గ్రామాల అభివృద్ధికి కృషి

మునిపల్లి(అందోల్): గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ అన్నారు. బుధవారం ఖమ్మంపల్లిలో గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ నిధుల ద్వారా మంజూరైన రూ.15లక్షలతో వేసిన సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయన్నారు. కేసీఆర్ కాలనిలో హైమాక్స్ లైట్లను, పాత వాటర్ ట్యాంక్ నుంచి కాసువాగు దర్గా వరకూ మెటల్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపీటీసీ శివలీల, సర్పంచ్ జాస్మీన్, ఉపసర్పంచ్ శాంతమ్మ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

న్యాల్‌కల్(జహీరాబాద్): కల్బేమల్ గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మైపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

◆ అన్నప్రసాద షెడ్ ప్రారంభం

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామిదేవాలయంలో అన్నప్రసాద షెడ్‌ను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు విరూపాక్షతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌లను ఘనంగా సత్కరించారు.

◆ ఇంటింటికీ సీపీఐ

నారాయణఖేడ్: ఏప్రిల్ 14నుంచి ఇంటింటికీ సీపీఐ నిర్వహించనున్నట్లు ఖేడ్ డివిజన్ కార్యదర్శి ఎస్. ఆనంద్ తెలిపారు. ఖేడ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన డివిజన్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. డివిజన్ నాయకులు సీహెచ్ అశోక్, ప్రవీణ్ కుమార్, తెంకటి కుమార్, ఇసాక్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఉపాధి హామీ కూలీలను పెంచాలి

కంది(సంగారెడ్డి): ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్డీఓ అడిషనల్ పీడీ వామన్‌రావు సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్‌రెడ్డి, ఉపాధిహామీ టీఏలు పాల్గొన్నారు.

◆ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఝరాసంగం(జహీరాబాద్): విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు మారుతి సూచించారు. బుధవారం జీర్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదోతరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. సర్పంచ్ రాంరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయలక్ష్మి, బాగయ్య, జగదీశ్వర్, రజిత, సునిత పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: గ్రామీణ రహదారుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల చౌరస్తా నుంచి జిన్నారం మండలం కొడకంచి వరకు 6.6 కిలో మీటర్ల మేర నిర్మించ తలపెట్టిన బీటి రోడ్డు పనులకు బుధవారం పెద్ద కంజర్ల చౌరస్తాలో మరియు సోలక్ పల్లి చౌరస్తాలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... మెరుగైన రహదారి సౌకర్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నూతన రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఒక కోటి15లక్షలు మంజూరు చేయగా, జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి రూ.7కోట్లు కేటాయించారన్నారు. త్వరితగతిన రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్ గౌడ్, పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



డీలక్స్ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ఎమ్మెల్యే ఎం భూపాల్‌రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే సూపర్ డీలక్స్ బస్సు సర్వీసును బుధవారం ఖేడ్ రాజీవ్‌చౌక్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖేడ్ నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు విద్య, వ్యాపార, వాణిజ్య తదితర అవసరాల నిమిత్తం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ మెరుగైన సేవలు అందించే క్రమంలో ఐదు స్టాపుల్లో మాత్రమే నిలిచేవిధంగా బస్సు సర్వీసును ప్రారంభించడం సంతోషకరమన్నారు. దీంతో ప్రయాణ సమయం తగ్గడమేకాకుండా, సౌఖ్యంగా ఈ బస్సులో ప్రయాణించొచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. డీఎం మల్లేశయ్య, అసిస్టెంట్ మేనేజరు ప్రవీణ్‌కుమార్, మెకానికల్ ఇంజినీర్ ధనుంజయ్, ఎస్సై వెంకట్‌రెడ్డి, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, రమేశ్ చౌహాన్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఖేడ్ పట్టణానికి చెందిన ఉప్పరి సాయిలు కుమారుడు విద్యుదాఘాతంతో మృతి చెందగా పరిహారం కింద రూ.5లక్షలు, గంగారాం తండాకు చెందిన గణపతికి రూ.19వేలు, వడిత్యా రాజుకు రూ.33,900ల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, కురుమ సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

షీ టీమ్ ఎస్ఐ నాగేశ్వర్‌రావు



అవగాహన కల్పిస్తున్న అధికారులు

పటాన్‌చెరు టౌన్: విద్యార్థులు తప్పనిసరిగా సైబర్ నేరాలతో పాటు షీ టీమ్ సేవలపై అవగాహన కలిగి ఉండాలని పటాన్‌చెరు నియోజకవర్గ షీ టీమ్ ఎస్సై నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సెల్‌ఫోన్లో సైబర్ క్రైం, షీ టీమ్ సేవలను వివరించారు. వారికి వీడియోలు చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...వాట్సాప్ ద్వార వచ్చిన లింకులను ఓపెన్ చేయకూడని, ఓటీపీ ఎవరు అడిగినా చెప్పకూడదన్నారు. ఆకతాయిలు వెంటపడి వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా డయల్ 100కు లేదా 7901148896కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ కానిస్టేబుల్ వీరమణి, బాలిక ఉన్నత పాఠశాల హెచ్ఎం స్పందన చౌదరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): వెలిమెల ప్రభుత్వ పాఠశాలలో ఎస్సై మహేశ్వర్ రెడ్డి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఆపద సమయంలో 100కు డయల్ చేయాలని కోరారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, పోలీసు సిబ్బంది రమేష్, కవిత, హనుమంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



మాట్లాడుతున్న రోజారాణి

కొండాపూర్(సంగారెడ్డి): హరిదాస్‌పూర్‌లో పోషణ పక్వాడా వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ ఏసుమణి ఉపాధి హామీ కూలీలకు చిరు ధాన్యలను తీసుకోవడం వల్ల కలిగే లాభాన్ని వివరించారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండోచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సాయిలు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ సూచించారు. బుధవారం మేదపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రసన్న నిర్వహించి, పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వమ్మ, ఆశా వర్కర్ లక్ష్మి, గ్రామస్తులు నర్సింలు, మజార్, ప్రవిణ్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): చిరుధాన్యాలు కలిగిన పోషకాహారాన్ని తీసుకోవాలని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి సూచించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని అంగన్‌వాడీలో పోషణ పక్షం లో భాగంగా తల్లులకు చిరుధాన్యాలు వాడకం, కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, సూపర్‌వైజర్ మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రతీ ఒక్కరు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి అన్నారు. బొంబాయికాలనీలో అంగన్‌వాడీలో నిర్వహించిన పోషణ పక్షంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

రాయికోడ్(అందోల్): కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్ అన్నారు. మహమ్మదాపూర్‌లో సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్‌తో కలిసి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, వీఆర్ఏ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): గొల్లగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ తొంట యాదమ్మకిష్టయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్ కుమార్, ఉప సర్పంచ్ స్వప్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, నాయకులు చింతా సాయినాథ్, సుధాకర్, పాల్గొన్నారు.